నిర్మాణాత్మక మూల్యాంకనం - 2 - 2023 - 24
ప్రథమ భాష - తెలుగు

20

తరగతి : 8] (గరిష్ఠమార్కులు : 20) [సమయం : 45 ని॥

విద్యార్థి పేరు : ..... క్రమ సంఖ్య : .....

I. అవగాహన - ప్రతిస్పందన : (4 మార్కులు)

అ) క్రింది గద్యమును చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4 x 1 = 4**

"శ్రీనగర్ అందమైన నగరం. శ్రీనగర్‌లో కెల్లా ప్రశస్తమైన దాల్ సరస్సులో తిరగడానికి చిన్న చిన్న పడవలు ఉన్నాయి. వాటిని 'షికారా'లు అంటారు. మా క్యాంపుకు దక్షిణంగా ఉన్న కొండ మీద నుంచి చూస్తే శ్రీనగర్ అద్భుతంగా మన చుట్టూ చిన్న పిల్లల కోసం సర్దిన బొమ్మల కొలువులా అనిపిస్తుంది." అని కృష్ణకుమారి గారు తన 'కాశ్మీర దీపకళిక'లో వివరించారు.

1. కొండమీద నుంచి చూస్తే శ్రీనగర్ ఎలా కనిపిస్తుంది ?
2. ఈ పేరా ఏ గ్రంథంలోనిది ?
3. 'షికారా'లు అని వేటిని అంటారు ?
4. పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (12 మార్కులు)

అ) క్రింది ప్రశ్నలకు నాలుగు లేక ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి. **2 x 2 = 4**

2. 'ఖండకావ్యం' ప్రక్రియ లక్షణాలు రాయండి.
3. యాత్రల వల్ల కలిగే ప్రయోజనాలు రాయండి.

ఇ) క్రింది వానిలో ఏదేని ఒక ప్రశ్నకు 8 లేక 10 వాక్యాలలో సమాధానం రాయండి. **1 x 8 = 8**

4. కష్టజీవుల గురించి కవి పడిన ఆవేదనను పాఠ్యభాగం ఆధారంగా సమర్థిస్తూ రాయండి.

(లేదా)

ఈ పాఠంలో మీకు నచ్చిన దర్శనీయ స్థలాన్ని గురించి వర్ణిస్తూ పది వాక్యాలు రాయండి.

III. భాషాంశాలు : (4 మార్కులు)

ఈ) క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **4 x 1 = 4**

5. పద్యంలో నాలుగు పాదములు ఉంటాయి. (నానార్థాలు రాయండి)
6. ఇంద్రజాల ప్రదర్శన ప్రేక్షకులను అబ్బురపరిచింది. (ప్రకృతి పదం రాయండి.)
7. అందరికీ శుభోదయం (పదాన్ని విడదీసి సంధి పేరు రాయండి)
8. భారతదేశము భిన్న సంస్కృతులకు నిలయం. (విగ్రహ వాక్యం రాయండి)